**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 22.11.2025** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రపంచ దేశాలలో అభివృద్ధి ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరూ పునరాలోచన చేయాలని దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఈరోజు జరిగిన G20 నాయకుల శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. దేశ ప్రజలకు మెరుగైన సంక్షేమం అందించడం కోసం ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.
3. తెలంగాణలో నిషేధిత CPI మావోయిస్టు పార్టీకి చెందిన 37 మంది మావోయిస్టులు రాష్ట్ర DGP ఎదుట ఈ రోజు లొంగిపోయారు.
4. గౌహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో భారత్‌తో జరుగుతున్న రెండవ టెస్ట్ లో దక్షిణాఫ్రికా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో ఈరోజు ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది.

………………………………………………………………………

**FUR REVISED: PM ADDRESS -G20**

ప్రపంచ దేశాలలో అభివృద్ధి ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరూ పునరాలోచన చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఈరోజు జరిగిన G20 నాయకుల శిఖరాగ్ర సమావేశంలో ప్రసంగిస్తూ, G20 చాలా కాలంగా ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి, అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినప్పటికీ, ఈ నమూనాలు అధికంగా మానవ వనరులను కోల్పోయి, ప్రకృతిని దోపిడీ చేయడానికి దారితీశాయని, ఆఫ్రికాలో ఈ సవాళ్లు తీవ్రంగా ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. న్యూఢిల్లీ జీ 20 సదస్సు నుండి కొన్ని చారిత్రాత్మక నిర్ణయాలు ముందుకు కొనసాగుతున్నాయని కూడా ఆయన పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన వలసలు, పర్యాటకం, ఆహార భద్రత, AI, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ,

ఆవిష్కరణలు  మహిళా సాధికారతలో జి 20 కి అధ్యక్షత వహిస్తున్న దక్షిణాఫ్రికా చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ప్రపంచపాలన వ్యవహారాలలో దక్షిణార్థ దేశాలు ఎక్కువ ప్రాతినిధ్యం వహించాలని పిలుపునిచ్చారు. భారత నాగరికత జ్ఞానంలో పాతుకుపోయిన సమగ్ర మానవతావాద భావనను భూగోళంపై పురోగతిని సమన్వయం చేయడానికి మార్గదర్శక సూత్రంగా పనిచేస్తాయని ఆయన ముఖ్యంగా పేర్కొన్నారు. 'ఒకే భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు' అనే దార్శనికతకు ఒక రూపాన్ని ఇస్తూ, ఆయన తన వ్యాఖ్యల సమయంలో నాలుగు కీలక చర్యలను  ప్రతిపాదించారు.

NSD

**PM- MEET**

ఇదిలా ఉండగా G20 శిఖరాగ్ర సమావేశానికి హాజరైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌తో సమావేశమయ్యారు. సామాజిక మాధ్యమ వేదిక Xలో పోస్ట్ చేసిన ఒక పోస్ట్‌లో,  జోహన్నెస్‌బర్గ్‌లో ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌ను కలవడం చాలా అద్భుతంగా ఉందని మోదీ అన్నారు. ఈ సంవత్సరం భారతదేశం-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త శక్తిని నింపిందని, ఇరుపక్షాలు బహుళ రంగాలలో దీనిని ముందుకు తీసుకెళ్లడానికి కొనసాగిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సు సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి  ఆంటోనియో గుటెర్రెస్‌తో కూడా ప్రధాన మంత్రి సంభాషించారు.

NSD

**PAKISTAN-HUMAN RIGHTS VIOLATION**

తమ సభ్యురాలు ఫర్వా అస్కర్ తో పాటు  జర్నలిస్ట్ అలీఫియా సోహైల్‌లను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని పాకిస్తాన్ మానవ హక్కుల కమిషన్ (HRC)తీవ్రంగా ఖండించింది.   పాకిస్తాన్ లో 27వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా శాంతియుతంగా జరిగిన నిరసన సందర్భంగా కరాచీ ప్రెస్ క్లబ్ వెలుపల నిన్న ఈ అరెస్టు జరిగింది. ఈ సంఘటనను భావ ప్రకటనా స్వేచ్ఛ  మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనగా అక్కడి మానవ హక్కుల కమిషన్ అభివర్ణించింది. పార్లమెంటు ఉభయ సభలు ఈ సవరణకు ఆమోదం తెలుపగా  అధ్యక్షుడు

ఆసిఫ్ అలీ జర్దారీ నవంబర్ 13వ తేదిన 27వ రాజ్యాంగ సవరణ బిల్లుపై సంతకం చేసిన తర్వాత ఈ నిరసనలు జరిగాయి.

NSD

**REV. DELHI POLICE ISI**

పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్న అంతర్జాతీయ ఆయుధ అక్రమ రవాణాదారుల ముఠా చేసిన ప్రయత్నాన్ని  ఢిల్లీ పోలీసులు ఛేదించి  నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. సమన్వయంతో కూడిన ఆపరేషన్‌లో, క్రైమ్ బ్రాంచ్ 10 అధునాతన పిస్టళ్లను స్వాధీనం చేసుకోగా, వాటిలో ఐదు టర్కీలో తయారు చేసినవి కాగా  మూడు చైనాలో తయారు అయ్యాయి. న్యూఢిల్లీలో ఈరోజు మీడియాకు వివరణ ఇచ్చే క్రమంలో, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్) సురేందర్ కుమార్ మాట్లాడుతూ, ఈ రాకెట్ పేరుమోసిన గ్యాంగ్‌స్టర్లకు ఆయుధాలను సరఫరా చేస్తోందని అన్నారు. ఈ నెట్‌వర్క్ పాకిస్తాన్ నుండి డ్రోన్‌లను ఉపయోగించి అత్యాధునిక విదేశీ పిస్టళ్లను అక్రమంగా రవాణా చేసిందని ఆయన అన్నారు.

**<u>బైట్</u>...........**

NSD

**PIB FACT CHECK- TEJAS**

దుబాయ్ ఎయిర్ షోలో తేజస్ ప్రమాదం తర్వాత లెఫ్టినెంట్ జనరల్ వికె సింగ్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని విమర్శించారని లెఫ్టినెంట్ జనరల్ ధిల్లాన్ ఆ వీడియోలో పేర్కొన్నట్లు పాకిస్తాన్ తన ప్రచార సామాజిక మాధ్యమ ఖాతాల ద్వారా పలు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లలో ప్రదర్శించిన వీడియో నకిలీదని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో   ఫ్యాక్ట్ చెక్ విభాగం తెలియజేసింది. లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) కెజెఎస్ ధిల్లాన్ అలాంటి ప్రకటన ఏదీ చేయలేదని భారత సాయుధ దళాలపై నమ్మకాన్ని దెబ్బతీసేందుకు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి కృత్రిమ మేధనుపయోగించి సృష్టించిందని తెలియజేసింది. అటువంటి నకిలీ కంటెంట్‌ను ఫార్వార్డ్ చేయవద్దని   ఎల్లప్పుడూ అధికారిక సమాచారంపై ఆధారపడాలని యూనిట్ పౌరులను కోరింది.

NSD

**ZELENSKY-PEACE PLAN**

అమెరికా ప్రతిపాదించిన 28-పాయింట్ల శాంతి ప్రణాళికను పరిగణనలోకి తీసుకున్నందున ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ తన దేశం చరిత్రలో అత్యంత క్లిష్ట సమయాన్ని ఎదుర్కొంటుందని అన్నారు. జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో, ఉక్రెయిన్‌పై ఒత్తిడి అత్యంత తీవ్రంగా ఉందని, దేశం ఇప్పుడు చాలా కష్టమైన ఎంపికను ఎదుర్కోవచ్చని, గౌరవం కోల్పోవడం లేదా కీలక భాగస్వామిని కోల్పోయే ప్రమాదం ఉందని జెలెన్స్కీ అన్నారు. వచ్చే వారం చాలా సవాలుతో కూడుకున్న సంఘటనలతో నిండి ఉంటుందని, అమెరికా ప్రణాళికను సవరించడానికి ప్రత్యామ్నాయాలను ప్రతిపాదించాలని తాను యోచిస్తున్నానని అందుకు ఉక్రెయిన్ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అన్నారు.

NSD

**REV. PREZ ANDHRA PRADESH**

దేశ ప్రజలకు మెరుగైన సంక్షేమం అందించడం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. దేశాభివృద్ధికి ప్రజల నైపుణ్యాలు బలాలను ఉపయోగించుకోవాలని ఆమె ఉద్ఘాటించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్రపతి ఈరోజు ప్రసంగించారు. సాయి కుల్వంత్ హాల్‌లో శ్రీ సత్యసాయి బాబాకు ఆమె నివాళులర్పించారు. సమిష్టి భాగస్వామ్యం కోసం విజ్ఞప్తి చేస్తూ, ఆధ్యాత్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ రంగం పౌరులు అందరూ ముఖ్యమైన పాత్ర పోషించాలని రాష్ట్రపతి అన్నారు. అందరి సమిష్టి కృషితో 2047 నాటికి భారతదేశం వికసిత్ భారత్‌గా మారగలదని ఆమె అన్నారు.

**(S/B- PRESIDENT)**

శ్రీ సత్యసాయి బాబా పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఆయన తన జీవితాన్ని సమాజం ప్రజల సంక్షేమం కోసం అంకితం చేశారని రాష్ట్రపతి అన్నారు. మానవాళికి సేవ చేయడం దేవునికి సేవ చేయడం అనే నమ్మకాన్ని శ్రీ సత్యసాయి బాబా ఎల్లప్పుడూ నొక్కిచెప్పారని ఆమె అన్నారు.

NSD

**DEFENCE-SEC-NCC DAY**

నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (NCC) సంఖ్యను 17 లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని జాతీయ అభివృద్ధికి, భద్రతకు దోహదపడేలా వివిధ కార్యక్రమాలలో దాని పాత్రను విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోందని రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ చెప్పారు. 78వ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (NCC) దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించిన ఆయన మాట్లాడుతూ... దేశంలో యువ జనాభా సగటు వయస్సు 28 సంవత్సరాల ఉందని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఈ జనాభా ప్రయోజనం దేశ పురోగతిని నడిపించే ప్రధాన శక్తి అని అన్నారు. దేశం యువ శక్తి సామర్థ్యానికి NCC ఒక బలమైన ఉదాహరణగా నిలుస్తుందని కూడా రాజేష్ కుమార్ సింగ్ అన్నారు.

## Maoists Surrender:

తెలంగాణలో నిషేధిత CPI మావోయిస్టు పార్టీకి చెందిన 37 మంది మావోయిస్టులు ఆ రాష్ట్ర DGP, B శివధర్ రెడ్డి ఎదుట ఈ రోజు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు తెలంగాణా రాష్ట్ర కమిటీ సభ్యులు, 25 మంది మహిళలు ఉన్నారు. వీరు ఒక AK - 47 రైఫిల్, రెండు SLR, నాలుగు - పాయింట్ 303 రైఫిల్స్, ఒక G3 రైఫిల్ సహా 8 ఆయుధాలను, 343 లైవ్ మందుగుండు సామగ్రిని పోలీసులకు అప్పగించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వ విధానం మేరకు రాష్ట్ర కమిటీ సభ్యులకు ఒక్కొక్కరికీ 20 లక్షల రూపాయిలు సహా మొత్తం కోటి 41 లక్షల 5 వేల రూపాయిలను రివార్డు మొత్తంగా అందజేశారు.

**(Sound Byte DGP)**

----MSL

**EVE MEN'S CRICKET STUMPS**

పురుషుల క్రికెట్‌లో, గౌహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో భారత్‌తో జరిగిన రెండవది ఆఖరి టెస్ట్ లో దక్షిణాఫ్రికా జట్టు తన మొదటి ఇన్నింగ్స్ లో ఈరోజు ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. అంతకుముందు, దక్షిణాఫ్రికా టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. భారత్ జట్టు తరపున, కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు

పడగొట్టగా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా ఒక్కొక్క వికెట్ తీశారు. కాగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ గాయం కారణంగా 2వ టెస్ట్ కు దూరమవడంతో వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియాకు నాయకత్వం వహిస్తున్నారు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి టెస్ట్ లో దక్షిణాఫ్రికా జట్టు భారత్ జట్టును 30 పరుగుల తేడాతో ఓడించింది.

NSD

**FUR REVISED: PM ADDRESS -G20**

Prime Minister Narendra Modi called for a profound rethinking of global development parameters. Addressing the first session of the G20 Leaders' Summit in Johannesburg, South Africa today, Mr. Modi noted that while the G20 has long shaped global finance and growth, prevailing models have deprived large populations of resources and driven the over-exploitation of nature, challenges felt acutely in Africa. He also noted that some historic decisions from the New Delhi Summit have been carried forward. He appreciated the South African presidency's work in skilled migration, tourism, food security, AI, digital economy, innovation and women's empowerment, and called for greater representation of the Global South in global governance structures. He highlighted the concept of Integral Humanism, rooted in India's civilisational wisdom, as a guiding principle to harmonise progress with the planet. Giving shape to the vision of 'One Earth, One Family, One Future', he also presented four key proposals during his remarks. Mr. Modi proposed for establishing a Global Traditional Knowledge Repository under the G20. Built on the Indian Knowledge Systems, this initiative would served a global platform for traditional knowledge and help preserve humanity collective wisdom for future generations. The Prime Minister proposed a G20 Africa-Skills Multiplier Initiative, aimed at preparing one million certified trainers in Africa over the next decade and enable large scale skill development through a train-the-trainers model across multiple sectors-boosting local capacity and long-term development. He also proposed the creation of a G20 Global Healthcare Response Team, emphasising the need for trained medical

experts from G20 countries who can be rapidly deployed during health emergencies and natural disasters. This, he said, would strengthen global health security and emergency response capacities. In order to address the growing threat of drug trafficking, including dangerous substances such as fentanyl, he suggested launching a G20 Initiative on Countering the Drug-Terror Nexus. This highlights in addressing drug trafficking as a threat to public health, stability and security, while also bringing together financial governance and security tools for effective actions and target a major source of Terror financing. The Prime Minster further urged for member nations to work together to dismantle this destructive economy. This is the first time that G20 Summit is being held in Africa.

**PM- MEET**

On the sidelines of the ongoing G20 Summit in Johannesburg, Prime Minister Narendra Modi today met with UK Prime Minister Keir Starmer.

In a post on social media platform X, Mr. Modi said it was wonderful to meet Prime Minister Keir Starmer in Johannesburg. He noted that this year has infused new energy into the India-UK partnership, and both sides will continue to drive it forward across multiple domains. The Prime Minister also had a very productive conversation with the Secretary-General of the United Nations, Mr. António Guterres, on the sidelines of the Summit.

**EVE MEN'S CRICKET STUMPS**

In Men's Cricket, South Africa were 247 for the loss of six wickets in their first innings against India on day One in the second and final Test at the Barsapara Cricket Stadium in Guwahati, when stumps were drawn this evening. Earlier, South Africa won the toss and opted to bat first. For the hosts, Kuldeep Yadav has bagged three wickets while Jasprit Bumrah, Mohammed Siraj and Ravindra Jadeja took one wicket each. Wicketkeeper-batter Rishabh Pant is leading Team India in this match as regular skipper Shubman Gill was ruled out of the 2nd Test due to a neck injury. South

Africa had defeated India by 30 runs in the first Test of the two match series at Eden Gardens in Kolkata.

**PAKISTAN-HUMAN RIGHTS VIOLATION**

The Human Rights Council (HRC) of Pakistan strongly condemned the illegal arrest and detention of its member Farwa Askar and Pakistani journalist Alifia Sohail. According to the rights body, the arrest took place yesterday outside the Karachi Press Club during a peaceful protest against the country's 27th Constitutional Amendment. It termed the incident a grave violation of freedom of expression and human rights. These protests came after Pakistani President Asif Ali Zardari signed the 27th Constitutional Amendment Bill on November 13, following its approval by both houses of Parliament. With his assent, the bill has now become part of Pakistan's Constitution. The Amendment aims to centralise military authority, elevate the role and immunity of five-star officers including Field Marshal, and create a new Federal Constitutional Court above the existing Supreme Court for constitutional matters. Earlier this week, the joint opposition alliance of Tehreek Tahaffuz-e-Ayeen-Pakistan carried out a protest rally from Parliament House to the Supreme Court in Islamabad against the amendment.

**REV. DELHI POLICE ISI**

Delhi Police has busted a racket of international arms traffickers linked to Pakistan’s intelligence agency ISI and arrested four suspects. In a coordinated operation, the Crime Branch recovered 10 sophisticated pistols, including five manufactured in Turkey and three made in China. Briefing media in New Delhi today, Joint Commissioner of Police (Crime) Surender Kumar said, the racket had been supplying arms to notorious gangsters. He said that the network used drones from Pakistan to smuggle high-end foreign pistols. According to officials, the Crime Branch team led by DCP Sanjeev Yadav apprehended Mandeep, a resident of Phillaur, and Dalwinder from Jalandhar, when they were on their way to deliver the weapons to someone in Rohini. The third accused has been identified as

Rohan Tomar of Baghpat in Uttar Pradesh, while the fourth arrested individual is Ajay, alias Monu. Mr Kumar said the further investigation is on in this case

## PIB FACT CHECK- TEJAS

The government has debunked a digitally altered video of Lt. Gen (Retd) KJS Dhillon being circulated on social media platforms by Pakistani propaganda accounts. In the video, Lt Gen Dhillon is seen claiming that Lt Gen VK Singh criticised Prime Minister Narendra Modi following the Tejas crash at the Dubai Air Show. The Fact Check Unit of Press Information Bureau informed that Lt Gen (Retd) KJS Dhillon has not made any such statement and the circulated video created is AI-generated to spread misinformation and undermine trust in the Indian Armed Forces. The unit also provided a link of original video for verification. It urged people not to fall prey to AI-generated lies designed to sow distrust and division. The unit urged citizens not to forward such fake content and to always rely on official sources.

## Zelensky-PEACE PLAN

Ukrainian President Volodymyr Zelensky has said that his country is facing one of the most difficult moments in its history as it considers the US-proposed 28-point peace plan. In an address to the nation Mr. Zelensky has said the pressure on Ukraine is at its heaviest and the country could now face a very difficult choice, either the loss of dignity, or the risk of losing a key partner. He said that the next week will be very challenging and full of events, as he plans to propose alternatives to amend the US plan and that Ukraine's interests must be taken into account in the document. Mr. Zelensky stressed that he will present arguments, persuade, and offer alternatives but will not give the enemy any reason to claim that Ukraine does not want peace. Recently, Mr. Zelensky announced that the US side presented him with a 28 point plan aimed at ending the conflict between Ukraine and Russia. Meanwhile,White House Press Secretary Karoline Leavitt rejected suggestions that the proposals would constitute

major concessions from Ukraine - and that Ukraine had been frozen out, saying the US had engaged equally with both sides.

**REV. PREZ ANDHRA PRADESH**

President Droupadi Murmu has said that the government is taking several steps to improve the lives of citizens. She stressed that skills and strengths of people must be harnessed for the nation's development. The President today addressed a special session at Prasanthi Nilayam, Puttaparthi, commemorating the centenary of Bhagwan Sri Sathya Sai Baba. She paid homage to Sri Sathya Sai Baba at the Sai Kulwant Hall. Appealing for collective participation, the President said spiritual organisations, NGOs, the private sector and citizens all have an important role to play. She said, India can become a Viksit Bharat by 2047 with the collective efforts of all.

**(S/B- PRESIDENT)**

Highlighting the role of Sri Sathya Sai Baba, the President said, he devoted his life to the welfare of society and people. She said, Sri Sathya Sai Baba always emphasised the belief that service to humanity is service to God. She said, Baba’s devotees across the world continue to serve the underprivileged and his message of selfless love expressed through selfless service, continue to inspire the people. Earlier, on her arrival in Puttaparthi, the President was received by Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu.

**DEFENCE-SEC-NCC DAY**

Government is planning to increase the National Cadet Corps' (NCC) strength from 17 to 20 lakhs and expand its role in various programs to contribute to both national development and national security. Defence Secretary Rajesh Kumar Singh said this while laying a wreath at the National War Memorial in New Delhi, on the occasion of 78th National Cadet Corps (NCC) Day. Pointing towards country's young population, with a median age of 28 years, Mr Singh said that this demographic advantage

is a major force driving country's progress. He also said that the NCC stands as a strong example of the nation’s youth power and potential.

**GAURAV:MEENU** **EP-I**

**22.11.2025**

**REV. TELANGANA-37 MAOISTS SURRENDER**

Thirty-seven underground members of the banned CPI (Maoist), including three senior State Committee Members, returned to the mainstream in Hyderabad, Telangana. They include 25 women who surrendered before Telangana Director General of Police B Shivadhar Reddy. They also surrender 8 firearms including one **AK**-47 and some live ammunition. Addressing the media, Mr Reddy said, it is one of the most substantial setbacks to the banned party in recent years. All of them have been present at the media briefing. The three senior leaders who surrendered include Koyyada Sambaiah known as Azad, a native of Mulugu district who had spent 31 years underground. Appasi Narayana known as Ramesh, from Peddapalli district spent 32 years underground and Muchaki Somada known as Erra, a native of Sukma district, served as State Committee Member of the Dandakaranya Special Zonal Committee.

The DGP further said the collective decision of the 37 cadres was influenced by the recent appeal by the State government to renounce violence and return to civilian life. He said the sustained operations, ideological disagreements, internal rifts and constant mobility restrictions had contributed to the weakening of the CPI (Maoist) across the region. The Stats Committee members have been given 20 lakh rupees while the total reward amount is 1 crore 41 lakh 5 thousand rupees, handed over through cheques and demand drafts, with further support to follow.

<> **M S Lakshmi/ Hyderabad /MAIL/1740 HRS.**